ChimataMusic.com

# ఏమని వ్రాయను?? ఏమని వ్రాయను??

**చిత్రం: పెద్దలు మారాలి (1974)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: ??**

**సంగీతం: B గోపాలం**

---

**పల్లవి:**

ఏమని వ్రాయను?? ఏమని వ్రాయను??

ప్రతి పలుకు విరహ గీతమై.. పరవశింపజేస్తుంటే!!

ఏమని వ్రాయను?? ఏమని వ్రాయను??

ప్రతి పలుకు నీ రూపమై.. పలకరించిపోతుంటే!!

ఏమని వ్రాయను?? ఏమని వ్రాయను??

ప్రతి పలుకు విరహ గీతమై.. పరవశింపజేస్తుంటే!!

ఏమని వ్రాయను?? ఏమని వ్రాయను??

ప్రతి పలుకు నీ రూపమై.. పలకరించిపోతుంటే!!

ఏమని వ్రాయను??

**చరణం 1:**

నింగిలోన తారలున్నా.. నీ కనుపాపలే కనిపించగా..

నింగిలోన తారలున్నా.. నీ కనుపాపలే కనిపించగా..

తోటలోన పూలెన్ని ఉన్నా..

తోటలోన పూలెన్ని ఉన్నా..

నీ సిగమల్లెలె కవ్వించగా!!

ఏమని వ్రాయను??

**చరణం 2:**

మొదటిరేయి మూగహాయి ఇంకా ఎదలో పులకించగా..

మొదటిరేయి మూగహాయి ఇంకా ఎదలో పులకించగా..

పిదప పిదప పెరిగిన మమత..

పిదప పిదప పెరిగిన మమత..

వేయింతలుగా వికసించగా!!

ఏమని వ్రాయను??

**చరణం 3:**

ఏ కలనైనా నీవే నీవే నీవే..

ఏ కలనైనా నీవే నీవే..

నా కౌగిలిలో నిదురించగా!!

అన్ని వేళలా నీవే నీవే నీవే..

అన్ని వేళలా నీవే నీవే..

నా కన్నులలో నివసించగా!!

ఏమని వ్రాయను?? ఏమని వ్రాయను??

**ప్రతి పలుకు విరహ గీతమై.. పరవశింపజేస్తుంటే!!**

**ప్రతి పలుకు నీ రూపమై.. పలకరించిపోతుంటే!!**

**పరవశింపజేస్తుంటే.. పలకరించిపోతుంటే..**

**లాలల లాలల లాలాలా.. పలకరించిపోతుంటే..**

**లాలల లాలల లాలాలా.. పలకరించిపోతుంటే..**